## బయ్యారంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## సంక్రాంతి వరకు కాలువలలో నీళ్లు కనిపించాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 360 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- మంగళవారం 24 డిసెంబర్ 2024



## పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

**హైదరాబాద్, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.



# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

- రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. వివరాలు 2లో

## యువతకు 10 లక్షల ప్రభుత్వోద్యోగాల కల్పన: ప్రధాని




## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనం దరికి గర్వకార ణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధా నిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడి ంచారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహి ంచిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్



అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పా టు చేసిం దన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసి ంహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మె ల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 22 మంది మృతి

**జెరూసలెం,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** గాజా పై శనివారం రాత్రి నుంచి సోమవారం ఉద యం వరకు ఇజ్రాయెల్ సాగించిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు చిన్నా రులు ఉన్నారు. మువాసీ ఏరియాలో ఇజ్రా యెల్ ప్రకటించిన మానవతా జోన్‌లోని శర ణార్థి శిబిరంపై సోమవారం జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు సహాయం అందిస్తున్న కాన్వాయ్‌పై జరిగిన దాడిలో మృతి చెందారని నాసర్ ఆస్పత్రి రికార్డులు చెబుతున్నాయి. మువాసీలో కారుపై జరిగిన దాడిలో ఇద్దరు చనిపో యారు. వేరే దాడిలో ఒకరు చనిపోయారు. డెయిర్ అల్ బలా నగరంలో శరణార్థుల



శిబిరంగా మారిన స్కూలుపై వైమానికదాడి వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అల్ అక్సా మార్టైర్స్ ఆస్పత్రి వెల్లడించింది. ప్రజల్లో కలిసి ఉంటున్న ఉగ్రవాదులపైనే తాము దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్ల డించింది. ఆదివారం రాత్రి బాగా పొద్దు పో యాక మానవతా జోన్‌లో హమాస్ మిలి టెం ట్‌ను టార్గెట్ చేసి దాడి చేసినట్టు పేర్కొంది.

# అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

- నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** సినీ నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉద యం 11 గంటలకు విచారణకు రావాలని నోటీ సులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియే టర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నిం చనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భ ంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘట నలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు.దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన



పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

# రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా...

### క్షమాపణలు చెబుతూ సీపీ ఆనంద్ పోస్ట్

**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీ య మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్య లకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేది కగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు. సం ధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజని జాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్య ంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్



మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు.



# వంగరలో నవోదయ విద్యాలయం

- పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం

**హనుమకొండ,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్నితెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి వివరాలు 2లో

## భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- వందే భారత్ రైలు త్వరలో స్లీపర్ కోచ్‌లు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.



## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట



## మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి వ్యవహారం

**- క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన కెసిఆర్, హరీష్ రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట




**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఉదయం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది.

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## వంగరలో నవోదయ విద్యాలయం

**(మొదటి పేజీ తరువాయి)**

హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు. మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రేమజంటను రప్పించి పెళ్లి చేస్తామని ఫోన్

**- అర్ధరాత్రి వేళ యువకుడి దారుణ హత్య**

**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పారిపోయిన ప్రేమజంటను ఇంటికి రప్పించి అనంతరం యువకుడిని గుర్తు తెలియని యువకులు కత్తులతో పొడిచ చంపారు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి లోపి ఆలీ కాంప్లెక్స్‌లో మహమ్మద్ సమీర్(25) వెల్డింగ్ పనులు జీవనం సాగిస్తున్నారు. గత సంవత్సరం నాచారంలోని ఓ భవనానికి వెల్లింగ్ పనుగులు చేయడానికి వెళ్లాడు. భవనం యజమాని కూతురుతో సమీర్ ప్రేమలో పడ్డాడు. గతంలో ఇద్దరు కలిసి అస్సాంకు పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరికి ప్రేమ పెళ్లి చేస్తామని యువతి కుటుంబ సభ్యులు చెప్పడంతో హైదరాబాద్‌కు వచ్చారు. అమ్మాయిని తీసుకెళ్లి మరో వ్యక్తితో నిశ్చితార్థం చేయడంతో సమీర్ అడ్డుపడినట్లు సమాచారం. డిసెంబర్ 21న అర్ధరాత్రి సమీర్ ఇంటి బయట కూర్చున్నాడు. కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి కత్తులతో సమీర్‌పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అడ్డుకోవడానికి ప్రయత్నించిడంతో వారిపై కూడా దాడి చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి కుటుంబ సభ్యులు పరారీలో ఉండడంతో వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో ఋఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకేఒక సీఎం కేసీఆర్

**• ప్రతీ క్రిస్మస్ వేడకల్లో గిఫ్ట్‌లు**

**• బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం : హరీశ్‌రావు**

**మెదక్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు.కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని



ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలువు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాంక్షలు తెలుపుతున్నాను.' అని హరీశ్ రావు అన్నారు.

## నమ్మక ద్రోహానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం

**• నమ్మించి నట్టేట ముంచుతుంది : ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం, రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఓ మాట, ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఎన్నికల ముందు ఓ మాట.. ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం, దుర్కి, నస్రుల్లాబాద్, మిర్జాపూర్, నాచుపల్లిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రుణాలు మాఫీ చేసి అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, డబ్బులు కట్టాలంటూ అంకోల్ తండాలో రైతులపై ఒత్తిడి తీసుకురావడం, బలవంతంగా భూముల వేలానికి ప్రయత్నించడం నియంతృత్వ పాలనను తలపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం , రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనం.' అంటూ ట్వీట్ చేశారు.

## అంగరంగ వైభవంగా పివి సింధి పెళ్లి

**• ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట**

**• నేడు హైదరాబాద్‌లో వివాహ విందు**



**హైదరాబాద్,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.ఆదివారం రాత్రి 11.20 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ లేక్‌లోని సుందరమైన రాఫెల్స్ హోటల్‌లో మూడుముళ్ల బంధంతో ఈ జంట ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖుల నడుమ వీరి పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్ళికి కేంద్రసాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు. అందుకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## యువతకు 10 లక్షల ప్రభుత్వోద్యోగాల కల్పన: ప్రధాని

**• ఏడాదిన్నరలో ఆ శాశ్వత ఉద్యోగాలు ఇచ్చాం**

**• 71 వేల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలు**

**• రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ వెల్లడి**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** గడచిన ఏడాది లేదా ఏడాదిన్నర కాలంలో యువజనులకు రమారమి పది లక్షల శాశ్వత ప్రభుత్వోద్యోగాలను తమ ప్రభుత్వం కల్పించిందని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. పరోక్షంగా ఒక రోజ్‌గార్ మేళాలో రిక్రూట్‌లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, పూర్వపు ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ ఆ విధంగా 'మిషన్ పద్ధతి'లో ఉద్యోగాల కల్పన జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో 71 వేల మందికి పైగా వ్యక్తులకు నియామక పత్రాలు అందజేశారు. యువ జనాభా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలకు కేంద్రం అని ఆయన పేర్కొన్నారు. నిజాయతీ, పారదర్శకత నియామక ప్రక్రియకు ఆధారంగా ఉన్నాయని మోడీ చెప్పారు. కొత్త నియుక్తులలో అధిక సంఖ్యాకులు మహిళలని మోడీ తెలియజేశారు. వారు ప్రతి రంగంలో స్వావలంబన సాధించాలన్నది తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. మహిళలకు 26 వారాల ప్రసూతి సెలవు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వారి కెరీర్‌లో ఎంతో ఉపయుక్తంగా ఉందని ఆయన తెలిపారు. 'పిఎం ఆవాస్ యోజన' కింద నిర్మించిన ఇళ్ల యజమానుల్లో అధిక సంఖ్యాకులు మహిళలే అని ప్రధాని చెప్పారు. దేశంలో మహిళా వికాసం చోటు చేసుకుంటున్నదని ఆయన చెప్పారు. భారతీయ యువజనుల సామర్థ్యాలను, ప్రతిభను గరిష్ఠంగా వినియోగించుకోవడం తమ ప్రభుత్వ ప్రాథమ్యం అని మోడీ తెలియజేశారు. స్టార్టప్ భారత్, డిజిటల్ భారత్ లేదా రోదసి, రక్షణ రంగాల్లో సంస్కరణలు వంటి పలు పథకాలకు వారే కేంద్రమని ఆయన పేర్కొన్నారు.జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) యువజనుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకున్నదని ఆయన చెబుతూ, ఈ విషయంలో మాతృభాష వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉద్ఘాటించారు. యువజనులు 13 భారతీయ భాషల్లో నియామక పరీక్షలు రాయగలిగేందుకు భాష అడ్డుగోడ కాకుండా తమ ప్రభుత్వం చూసిందని ప్రధాని తెలిపారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్ గ్రామీణ భారతం అభివృద్ధి కోసం, దేశ ప్రగతి కోసం పాటుపడ్డారని మోడీ పేర్కొంటూ, గ్రామాల్లో స్వయం ఉపాధి అవకాశాల కల్పన, ఉద్యోగాల సృష్టి ద్వారా తమ ప్రభుత్వం ఆయన విధానాన్ని అనుసరించిందని తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, కొత్తగా నియమించిన 71 వేల మందిలో 29 శాతం మందికి పైగా ఒబిసి కేటగరీకి చెందినవారని తెలియజేశారు. వెనుకబడిన తరగతుల వారి నియామకం యుపిఎ హయాంలో కన్నా మోడీ ప్రభుత్వ హయాంలో 27 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన తెలిపారు. సోమవారం నియుక్తుల్లో ఎస్‌సిలు 15.8 శాతం మంది, ఎస్‌టిలు 9.6 శాతం మంది ఉన్నారని జితేంద్ర సింగ్ తెలిపారు.

# బయ్యారంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



**బయ్యారం, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల కేంద్రంలోని కెజివిబి, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నామాలపాడు లో ఉన్న ఈఎంఆర్ఎస్, లను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహల లోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారము నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందించాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య, వైద్యం అందించాలని సూచించారు. వసతి గృహాలలో రాత్రి సమయాలలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, డోర్లకు మేస్ సిద్ధం చేయాలని, టాయిలెట్స్, కిచెన్ షెడ్స్, ఎప్పటికప్పుడు సానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని కోరారు. అన్ని వసతి గృహాలలోని విద్యార్థిని, విద్యార్థులకు భోజనం, వైద్యం లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని సబ్సిడీల ద్వారా క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తల చేత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్ బి.విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# " పి.వి నరసింహారావు సేవలు చిరస్మరణీయం..."

- జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్



**జమ్మికుంట, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, దివంగత ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పి.వి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పివి నరసింహారావు దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి ది అని నాయకులు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర పీవీది. భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర అని నాయకులు గుర్తు చేశారు. దేవి సేవల్ని వారి ఆలోచన విధానాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని ముందు తరాలకు తెలియజేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిధ్, అంజి, రాజ్ కుమార్, అష్రఫ్, వంశీ, మహేష్, నభి, లోకేష్‌లు పాల్గొన్నారు.

# మోదీ వైపే యువత రాణా ప్రతాప్

**ఖానాపురం, డిసెంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి భారతీయ జనతా పార్టీ వైపు వస్తున్న యువత బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేటలో ఖానాపురం మండలం గొల్లగూడెం తండాకు చెందిన యువ నాయకులు లవన్ నాయక్ ఆధ్వర్యంలో యువకులు బానోత్ విజేందర్, తేజావత్ శ్రీను, ధరావత్ తిరుపతి మరియు తదితరులు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోదీ పరిపాలనలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, రాష్ట్రంలో, జిల్లాలో మరియు నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ ఎదుగుదలను చూసి బీజేపీ పార్టీకి ఆకర్షితులైతున్న యువత అని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తామని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు కల్పించుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, ఖానాపురం మండల నాయకులు రాధారపు అశోక్, చెన్నారావుపేట మండల నాయకులు మురాహరి విజయ్, బన్నీ, భూక్య సంతోష్, బానోత్ రాహుల్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కాలనీలోని 58 మంది జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...

- టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్...













**మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో 58మంది జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో సోమవారం పర్యటించిన సిహెచ్ శ్రీనివాస్ జర్నలిస్ట్ లతో ఉత్సాహంగా గడిపారు. 58మంది వర్కింగ్ జర్నలిస్ట్ లు ఒకచోట కాలనీగా నివసించడానికి సిద్దమవుతున్న ఈ.. ప్రాంతాని చూస్తే ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణప్రాంత జర్నలిస్ట్ ల జీవన ప్రమాణాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మన జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తెలియంది కాదని, చక్కగా స్థలం ఉండి, కొన్ని తాత్కాలిక నిర్మాణాలు కూడా జరుపుకున్న ఈ..58మంది జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చినట్లయితే రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. రాష్ట్రప్రభుత్వానికి కీర్తి పెంచేలా.., జర్నలిస్ట్ లకు జీవితాంతం గుర్తుంచుకనేలా ఈ..పని చేసేందుకు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులందరు ప్రయత్నం చేయాలని కోరారు. త్వరలోనే మన మహబూబాబాద్ జిల్లా వాసి, మన మాజీఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ని, రెవిన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి, మహబూబాబాద్ జర్నలిస్ట్ ల కోరికను నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తామని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు జర్నలిస్ట్ కాలనీ విద్యుదీకరణ పనులకోసం రూ. 9లక్షలు తన నిధుల నుండి మంజూరు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కు, జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి పనుల కోసం రూ. 5లక్షలు తన నిధుల నుండి కేటాయిస్తానని మాట ఇచ్చిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు కూడా జర్నలిస్ట్ కాలనీలో అంతర్గత అభివృద్ధి పనులకు తమ సహకారం ఉంటుందని మాట ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ..సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఈ.. కార్యక్రమంలో ఇంటి స్థలాలు అందుకున్న జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# పొన్నం శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





**రామడుగు, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గుండిగ్రామంలోని ఇటీవల మరణించిన కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యుల తో మాట్లాడి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామడుగు బిజెపి మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొలపూరి రమేష్, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, బీజేయం అధ్యక్షులు దురుశెట్టి రమేష్ ఉపాధ్యక్షులు వేముల కుమార్ కళ్లెం శివ, బీజేవైఎం ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, మండల కార్యదర్శి దామయగరి భూపతి, మాజీ సర్పంచ్ పొన్నం తిరుపతి గౌడ్ నాగరాజు, సాయికుమార్, ఉత్తేమ్ సాయికుమార్‌లు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు శ్రీ ప్రగతి విద్యార్థి ఎంపిక



**రామడుగు, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాలకేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియం లో సీఎం కప్- 20 24 ఉమ్మడి కరీంనగర్ జిల్లాతైక్వాండోపోటీలలో కరీంనగర్ జిల్లా రామడుగు మండల్ గోపాల్ రావు పేట గ్రామం శ్రీ ప్రగతి హై స్కూల్ చెందిన కె. విష్ణువర్ధన్ 7th class సబ్ జూనియర్ అండర్ 35 kgs విభాగంలో తైక్వాండో లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు పాఠశాల యాజమాన్యం తెలిపారు వీరిని కరస్పాండెంట్ రాధాకృష్ణ ,ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి, డైరెక్టర్స్ , కోచ్ సంతోష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.



# వేముల భాస్కర్ ఆధ్వర్యంలో గోశాలకు గడ్డి పంపిణీ

**గంగాధర, 23 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఈరోజు వేములవాడలోని గోశాలకి జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్ గారి ఆధ్వర్యంలో గోషలలోని ఆవులకు గడ్డి కట్టలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంచాల చందు, పెరుక మహేష్, తూము కరుణాకర్, రాజు, రవి, లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది.

# పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఆచంపల్లిలో మాజీ సర్పంచ్ గంగాధర శంకరయ్య సంవత్సరీకం వారికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించినారు మరియు పాల్గొని దండు కనుకయ్య అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన చొప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో ఆ నలుగురూ



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ సాయి తిరుమల వైన్స్ ముందు నలుగురు మద్యం మత్తులో విరంగం సృష్టించడమే కాకుండా. మద్యం సేవించి షాపులోని మద్యం అమ్మకాలకు ఆటంకం కలిగిస్తూ. నలుగురు యువకులు మద్యం మత్తులో వీరంగం సృష్టించారని వైన్స్ షాపు యాజమాన్యం పిర్యాదు మేరకు మొగుళ్లపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా మద్యం మత్తులో వైన్స్ సిబ్బంది నీ దుర్భాషలడుతూ. ఫ్రీ గా మద్యం ఇవ్వాలని దురుసుగా ప్రవర్తిస్తూ. మద్యం మత్తులో ఉన్న వ్యక్తులను దేవునూరి వెంకటేష్, దేవునూరి నరేష్, వనం అశోక్, వనం నాగరాజులుగా గుర్తించడం జరిగింది. వైన్స్ సిబ్బంది పిర్యాదు మేరకు అట్టి వ్యక్తులను అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ కి తరలించి విచారణ చేస్తున్నట్లు మొగుళ్లపల్లి పోలీసులు తెలిపారు. ప్రతి సమస్యకు పారష్కారం ఒకటి ఉంటుందని చట్ట ప్రకారం సమస్య పరష్కరించుకోవాలని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సమస్యను సంబందించిన అధికారులకు నేరుగా విన్నవించి పరిష్కారం చేసుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని పోలీసులు అన్నారు.

# దుకాణ సముదాయ షట్టర్ల కేటాయింపుపై విచారణ..

**కరీంనగర్, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ సివిల్ హాస్పిటల్ వద్ద నిర్మించిన 126 దుకాణ సముదాయ షట్టర్ల కేటాయింపులో అనర్హులకు కేటాయించారని వివిధ మాధ్యమాలలో వచ్చిన కథనాల నేపథ్యం లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పందించారు. నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ను షట్టర్ల కేటాయింపు పై సమగ్ర విచారణ జరిపి 52 మంది లబ్ధిదారుల జాబితాలో ఎవరు స్ట్రీట్ వెండర్లు ఉన్నారో గుర్తించాలని ఆదేశించారు.



## ఎమ్మెల్యే కప్‌కు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**ఇల్లంతకుంట, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పని చేస్తున్నాం..

### - చింతకుంటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సుడా చైర్మన్...





**కొత్తపల్లి, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, శంఖుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేశారు. రూపాయలు పది లక్షలతో మహిళా సమాఖ్య భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అనంతరం ఆరు లక్షల వ్యయంతో అయిదు కూడళ్ళలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.

## జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి



**కరీంనగర్, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతిని నిర్వచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పీవీ రాజ్ కుమార్, బేతి మహేంధర్ రెడ్డి పీవీ నర్సింహారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతు పీవీ దేశానికి చేసినసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుని సస్పెన్షన్

**సీరోల్, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం ప్రభుత్వ పాఠశాల కాంపెల్లి తండా( సక్రం నాయక్ తండా) ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ధరం సోత్ శ్రీను విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తు అశ్లీల వీడియోలను చూపించిన ఉపా ధ్యాయుని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల ప్రాథమిక విచారణ ఆధారంగా వెంటనే సస్పెండ్ చేస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి గారు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయాన్ని జిల్లా సంక్షేమ శాఖ( డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), బాల రక్షా భవన్ మహబూబాద్ వారిని ఎం క్వైరీ కమిటీ వేసి సమగ్ర విచారణకు నియమించడం జరిగింది.

## ‘ఇంటి నిర్మాణ నమూన’కు ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజ





**బయ్యారం,డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో అర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని అధికారుల పర్యవేక్షణ మేరకు ఇందిరమ్మ ఇల్లు వస్థాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం బయ్యారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు ‘ఇంటి నిర్మాణ నమూనా’ కు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజ చేసి,శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని పేద,బడుగు,బలహీన వర్గాల ఇంటి నిర్మాణం కోసం 70,80 గజాల స్థలం ఉండాలని అన్నారు. ఇంటి నిర్మాణమునకు నోచుకోని వారు, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయలతో నాలుగు విడతలుగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ప్రభుత్వనికి చెడ్డ పేరు రాకుండా హౌసింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రామచంద్రాపురం రోడ్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల నుంచి సాధక బాధకాలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో సుమారుగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించిన గన్ని బస్తాలను సంబంధిత జిల్లా అధికారులు మిల్లర్లకు ఆర్ఓఆర్ ఇచ్చి జాప్యం లేకుండా,ధాన్యం తరలించాలని, లేని ఎడల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో ధాన్యపు బస్తాలను ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫోన్ ద్వారా ఆదేశించారు.దీనితో అధికారులు తక్షణమే ధాన్యం తరలించేందుకు ఏర్పాటు చేస్తామని,జిల్లా జేసి ఎమ్మెల్యేకు హామీ తెలిపారు.అనంతరం గంధంపల్లి గ్రామంలో డాక్టరెట్ పొందిన కల్పనా దేవిని కలిసి అభినందించారు. అదే విధంగా మృతుడు ఈసం రవి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.హౌసింగ్ డిఈ రాజయ్య, ఏఈలు జగదీష్, లాల్ సాబ్, మండల తహసీల్దార్ బి.విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్,చెరుకుపల్లి నాగమణి,వెంకటపతి,గణేష్,మంగిలాల్,శ్రీనివాస్, ఉపేందర్, రవి, బాబా,మండా నాగరాజు, మండలంలోని గ్రామ పంచాయతీ ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ సర్పంచులు ఉన్నారు.

## బాలికల హాస్టల్‌లో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, డిసెంబర్ 23 (పీసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించిన విషయం తెలిసిందే, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈరోజు బోర్ ప్రారంభించి విద్యార్థుల నీటి సమస్య తీర్చారు.తదనాంతరం విద్యార్థులు మరియు అధ్యపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గురుకుల హాస్టళ్లను నిర్వీర్యం చేసారని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని , హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనకయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత పాలకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి

- రాజ్యాధికారమే లక్ష్యంగా వైరుధ్యాలను పక్కనపెట్టి ఐక్యత కోసం ఒకే వేదికపై అంబేద్కర్ ఇష్టులు, కమ్యూనిస్టులు, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు
- చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**కాప్రా, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జేఏసీ నాయకులు మరియు సోషల్ డెమొక్రటిక్ జేఏసీ నాయకులు కోలా జనార్దన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం. సంపదలో ప్రతి ఒక్కరికి న్యాయమైన వాటా, పాలనలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం, అధికార వికేంద్రీకరణ, కళ్ళముందు పాలన అనే ప్రజాస్వామ్య మౌలిక లక్షణాలు కలిగిన సమాఖ్యా స్వభావాన్ని అందించేలా భారత పాలకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని తెలంగాణ జేఏసి ఫౌండర్ మరియు సోషల్ డెమొక్రటిక్ జేఏసీ నాయకులు కోలా జనార్దన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోరారు. 2024, డిసెంబర్-22 న ఆదివారం రోజు శోషల్ డెమొక్రటిక్ జేఏసి అధ్వర్యంలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, రాజకీయ రిజర్వేషన్లు, ఎన్నికల కమిషన్ బాధ్యతలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం సిఐటియు కార్యాలయం, సౌత్ కమలానగర్, ఇసియల్ లో జరిగిన కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ గొడుగు యాదగిరి, బి.ఎల్.పి. నల్లా సూర్యప్రకాష్, బహుజన సాంస్కృతిక నేత నల్ల రాదా క్రిష్ణా, జర్నలిస్ట్ బి సుదర్శన్, ధనలక్ష్మి, షేక్ షావలి, అక్కు సునీత, అడ్వకేట్ పొన్నం దేవరాజ్ గౌడ్ మరియు వివిధ అంబేద్కర్ సంఘాలు , బిసి సంఘాలు మరియు వివిధ కమ్యూనిస్టు పార్టీల నాయకులు పాల్గొని తమ సందేశాలతో పాటు దిశా నిర్దేశం చేశారు. అనంతరం భవిష్యత్ కార్యచరణలో భాగంగా జనవరి-5 న మధ్యాహ్నం రెండు గంటలకు కమలానగర్, సిఐటియు కార్యాలయం, ఇసియల్ లో జరిగే సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించుకొని, ముందుకు వెళ్ళడానికి తగిన కార్యచరణను రూపొందించు కోవాలని తీర్మానించారు.



## బూత్ కమిటీలతోనే బిజెపి పార్టీ పటిష్టం

- బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాల, డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** బూత్ కమిటీలతోనే భారతీయ జనతా పార్టీ వరీష్టమవుతుందని. చిట్యాల మండలంలోని. నవాబుపేట., చింతకుంట. రామాయపల్లి ,.కైలాపూర్.గ్రామాల్లో బూత్ కమిటీలను వేయడం జరిగిందని. చిట్యాల బిజెపి మండల అధ్యక్షులు బుర వెంకటేష్ గౌడ్ అన్నారు.అనంతరం బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.బూత్ నెంబర్: 105 అధ్యక్షులు. గోపగాని రాజేంద్రప్రసాద్.బూత్ కార్యదర్శి: మంజరపు రాజకుమార్.లాభార్తి ప్రముక్: బర్ల గణేష్మన్ కీ బాత్ ప్రముక్: దువ్వల యాదగిరి. వాట్సాప్ గ్రూప్ ప్రముక్: అనగాని లక్ష్మణ్. బూత్ నెంబర్:106 అధ్యక్షుడు మోత్కూరి సదానందం.బూత్ కార్యదర్శి : ఇనుగాలా సాయికిరణ్.BLA 2 : గువ్వల అన్వేష్ సభ్యులు : బోడ సాయి కృష్ణ, పప్పు స్వామి ,మోత్కూరి స్వాతి,పప్పులత బూత్ నెంబర్:107 అధ్యక్షులు : బోయిన అజయ్బూత్ కార్యదర్శి : ఆవుల తిరుపతిలాభార్తి ప్రముక్: చింతల రమణ కుమార్మనకి బాత్ ప్రముక్: కన్నవేణి కార్తీక్.వాట్సాప్ గ్రూప్ ప్రముక్ : చింతల సురేందర్బూత్ నెంబర్: 109 అధ్యక్షులు : లట్కే స్వామిబూత్ కార్యదర్శి : దానవెన అశోక్లబర్తి ప్రముఖ్ :ఎలేటి తిరుపతిరెడ్డిమన్ కి బాత్ ప్రముక్: ఎల్లో టీ విజేందర్.వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ : భామల్ల పెల్లి రామకృష్ణ.BLA 2: మరపల్లి సంపత్ సభ్యులు : పెద్దవెన కొమురయ్య దానవెన సదయ్య దానవీనఉమ వెలగంటి వెంకన్న ఈర్ల మమత పెద్దవేని మానస జిల్లా మండల నాయకులు బిల్ల సత్యనారాయణ రెడ్డి రాయిని శ్రీనివాస్ మండల రాఘవరెడ్డి మాదారపు రాజు కత్తుల ఐలయ్య చింతల రాజేందర్. తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలలో బంగారు పతకం సాధించిన సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని





**గంగాధర, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో సీఎం క్రీడా పోటీలలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన హ్యాండ్ బాల్ క్రీడలో గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని యు. దీప్తి ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన యు. దీప్తికి పాఠశాల కరస్పాండెంట్ వీరేశం ప్రశంస పత్రంతో పాటు గోల్డ్ మెడల్ ను అందజేసి అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని దీప్తిని అభినందించారు.

## నేషనల్ లెవల్లో ఆర్ట్ కాంపిటీషన్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన వివేకానంద విద్యాలయం





**గంగాధర, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధరగత ఆగష్టు నెలలో నేషనల్ లెవెల్ ఆర్ట్ కంపిటేషన్ వివేకానంద విద్యాలయం గంగాధర లో నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీలలో 243 మంది విద్యార్థులు పాల్గొనగ 54 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రంజ్ మెడల్స్ తో పాటు నేషనల్ లెవెల్ రెండవ బహుమతి ( టి శాన్వి శ్రీ ) మరియు నాలుగవ బహుమతి ( శివ దీక్షిత ) సాధించడం జరిగింది. ఇట్టి విద్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ లక్ష్మారెడ్డి డైరెక్టర్ అనంతరెడ్డి మరియు ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉషారాణి, ఆర్ట్ టీచర్ రామానుజచారీ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇట్టి కార్యక్రమాన్ని తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించి బహుమతులు ప్రధానంతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిచడం జరిగింది విద్యార్థుల నృత్యాలతో పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందించడం జరిగింది.

## గంగాధర పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**గంగాధర, డిసెంబర్ 23 (పీసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్ ను సోమవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారు చేస్తున్న విధులు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై నరేందర్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# సమాజంలో సామరస్యం వెల్లి విరియాలి

● ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**మానకొండూరు, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో సామరస్యం వెల్లివిరియాలంటే యేసు బోధనలను ఆచరించటమే మార్గమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్.ఎం.డీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో సోమవారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రేమ భావాన్ని, సేవాతత్పరతన, క్షమాగుణాన్ని బోధించారని, వీటిని ఆచరించడం ద్వారా మనిషి సన్మార్గంలో నడవాలన్నారు. క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమైన క్రిస్మస్ ను ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని, క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెల కొనాలని,సమాజంలో సామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాక్షించారు. అంతకు ముందు ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, శంకరపట్నం తహసీల్దార్ బత్తుల భాస్కర్, ఇల్లంతకుంట తహసీల్దార్ ఫారుఖ్, గన్నేరువరం తహసీల్దార్ నరేందర్, మానకొండూర్ డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్ఐ సతీష్, పాస్టర్లు సామ్యేల్, ఇషాక్ తోపాటు రాజిరెడ్డి,జాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు లబ్ధి..

● 48 మందికి కళ్యాణ లక్ష్మి సాయం..

● చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**ఇల్లంతకుంట, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే తమ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవరం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఈ పథకం ద్వారా అందిస్తున్న లక్షా 116 రూపాయల సాయం వారి ఆర్థిక అవసరాలను కొంత మేరకు తీర్చగలుతున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పసుల వెంకటి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఎలగందుల ప్రతాప్, గుండ్రెడ్డి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన ఎంఆర్ పిఎస్ నాయకులు

**బయ్యారం, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో రామగుండాల, కోటగడ్డ ప్రధాన రహదారి కూడలిలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బయ్యారం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెరుకుపల్లి నరసయ్య నాగమణి, దాసరి శ్రీధర్,బాల్యం రవి ల అధ్యక్షతన సోమవారం నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత ను కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే కేంద్ర ప్రభుత్వం అతన్ని వెంటనే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో భాగంగా రిజర్వేషన్ ఫలాలను అంది పుచ్చుకొని ఎంపీ,కేంద్ర హోంమంత్రి అయిన అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసిననందుకు వెంటనే రాజీనామా చేయాలని, అంబేద్కర్ విగ్రహం ముందు క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# త్వరలోనే కరీంనగర్‌లో పెద్ద ఎత్తున గిరిజన సెమినార్ నిర్వహణ

● తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా బంజార సేవా సంఘం అధ్యక్షులు రాములు నాయక్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాలోత్ రాంచందర్ నాయక్ అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అల్ ఇండియా బంజార సేవా సంఘం అధ్యక్షుడు రాములు నాయక్ హజరై రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతు రాజకీయ రిజర్వేషన్లు మరియు ఉద్యోగ రిజర్వేషన్లపై మాట్లాడుతు 10 శాతం రిజర్వేషన్లు అమలు చెయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అలాగే తిరుపతిలోని హతిరాం మహరాజ్ ట్రస్ట్ మఠం ఆస్తులను పరిరక్షణ బాధ్యత ను రాష్ట్ర ప్రభుత్వ తీసుకుని హతిరాం మహరాజ్ ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని అలాగే కరీంనగర్ జిల్లాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు itdaను ఏర్పాటు చేయాలని అలాగే ఎక్సైజ్ శాఖ లో 10 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని 33 జిల్లాలో అల్ ఇండియా బంజార సేవా సంఘం కమిటీల ఎన్నిక ప్రక్రియ పూర్తి చేస్తామని అలాగె కరీంనగర్ లో పెద్ద ఎత్తున గిరిజన సెమినార్ నిర్వహిస్తామని అన్నారు ఇ కార్య క్రమంలో రాష్ట్ర ముఖ్య నాయకులు కిషన్ సంగ్ రాథోడ్ రాందాస్ నాయక్ జిల్లా ప్రధాన కార్య దర్శి జి రాందాస్ నాయక్ నాయకులు డి తిరుపతి నాయక్ జి తిరుపతి నాయక్ రాజునాయక్ రవినాయక్ డా దశరత్ నయక్ శ్రవణ్ నాయక్ బిచ్చునాయక్ శంకర్ నాయక్ శంకరయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్...





**కరీంనగర్, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, కరీంనగర్ ముస్లిం జెఎసి జిల్లా అధ్యక్షుడు హోటల్ మానేరు అధిపతి షేక్ అబూబకర్ ఖాలీద్, పాత బజార్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అబూబకర్ ఖాలీద్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్నలిజంతో పాటు ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో అలీ భాయి, సులేమాన్, ఉస్మాన్, మహబూబ్, షంషేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా,డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్లోని డయాలసిస్ కేంద్రం, ఫార్మసీ, ఇన్ పేషంట్ల వార్డ్స్ , సాధారణ వార్డులను తిరుగుతూ చికిత్స పొందుతున్న పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు, అత్యవసర పరిస్థితులలో వచ్చే ప్రతి ఒక్కరికి వైద్య చికిత్సలు అందించాలని, పేషెంట్స్ వారిని ఆప్యాయతగా చూసుకోవాలని, వైద్య పరీక్షలు వెంట వెంటనే నిర్వహించి చికిత్సలు చేయాలన్నారు, ఆస్పత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను తనిఖీ చేశారు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు, నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు, ఆస్పత్రిలోని పెండింగ్ లో ఉన్న విస్తరణ, అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు,హాస్పటల్లో డాక్టర్స్, వైద్య సిబ్బంది, నిత్యం అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గఫార్, సిబ్బంది ఉన్నారు.



# ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



**రామడుగు, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం లోని వెంకట్రావుపల్లి గ్రామములోని ఇటీవల అనారోగ్యం తో మరణించిన మిట్ట కుమార్ - లస్మయ్యగ్రామం వెంకట్రావు పల్లితన డిగ్రీ క్లాస్ మేట్స్ జాగృతి కళాశాలవారు 37000/- ఆర్థిక సాయం అందించారు. గ్రామ ప్రజలు స్నేహితులకు అభినందించారు.

# గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న



**రామడుగు, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం ను కలిసి సన్మానించిన కరీంనగర్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపాలరావుపేట మాజీఎంపీటీసీ, తాజా మాజి సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి, కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం లావణ్య నాగప్రసాద్ పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన దైవాల ప్రనీష్



**రామడుగు, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హ్యాండ్ బాల్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ స్టూడెంట్ గోల్డ్ మెడల్ సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీఎం కప్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో దైవాల ప్రనీష్ జిల్లా టీం తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచాడని తెలిపారు. 27 నుంచి 30వ తేదీవరకు హన్మకొండలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ ప్రనీష్ను అభినందించారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి: జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

**జగిత్యాల, టౌన్ డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాసమీకృత ఆడిటోరియంలో కార్యాలయంలో ప్రజావాణ కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డికలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ.హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రేవతి కుటుంబానికి ఆర్థిక సాయం 5 కోట్లు రూపాయలు

# అల్లు అర్జున్ వెంటనే ఆర్థిక సాయం చేయండి

● తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి



**హుజురాబాద్, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల హైదరాబాద్ పట్టణంలో సంధ్య సినిమా థియేటర్ వద్ద జరిగిన సంఘటన లో శ్రీమతి రేవతి మరియు అతని కుమారుడు తేజ ఇద్దరు గాయపడగ శ్రీమతి రేవతి అక్కడినే మరణించెను ఆమె కుమారుడు తేజ కు వారి తండ్రి భాస్కర్ కిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా అప్పటినుండి ఇప్పటివరకు అతను కోలుకునే పరిస్థితి లేదు భాస్కర్ కుటుంబంలో ఇంత పెద్ద సంఘటన జరిగి వారు ఎంతో వారి కుటుంబం ఇప్పటివరకు కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది ఆరోజు పుష్ప-2 సినిమా విడుదల అయిన సందర్భంగా ఆ యొక్క సంధ్య సినిమా థియేటర్ వద్దకు అల్లు అర్జున్ గనుక రాకుంటే ఈ సంఘటన జరగకపోయేది చెప్పి చెప్పకుండా ఆ సంధ్య సినిమా థియేటర్ వద్దకు వచ్చి చేయి ఊపడంతోనే అక్కడ చుట్టుపక్కల ఉన్న సినిమా థియేటర్లలో వద్ద ఉన్న ప్రజలు రోడ్డు మీద ఉన్న ప్రజలు అందరూ ఒకేసారి అక్కడికి చేరుకోవటంతో అక్కడ ఏం చేయాలో తోచకుండా సరైన ఈ సంఘటనకు సినిమా యాక్టర్ అల్లు అర్జున్ బాధ్యత కనుక వెంటనే అల్లు అర్జున్ మానవత్వంతో ఉన్నట్లయితే వెంటనే భాస్కర్ కుటుంబానికి పలకరించవలసిన బాధ్యత సినిమా యాక్టర్ అల్లు అర్జున్ కు లేదా ఇప్పటివరకు ఈ సంఘటన జరగటంతో సంధ్య థియేటర్ వద్ద శ్రీమతి రేవతి మరణించింది మరియు ఆమె కుమారుడు తేజ కిమ్స్ హాస్పిటల్ లో ఇప్పటివరకు ట్రీట్మెంట్ పొందుతూనే ఉన్నాడు అలాంటి సంఘటన బాధ్యత సంధ్య టాకీస్ యజమాని మరియు సినిమా యాక్టర్ పుష్ప టు హీరో అల్లు అర్జున్ కనుక ఇప్పటికైనా అల్లు అర్జున్ మానవత్వం హృదయం ఉన్నట్లయితే ఇప్పటికైనా భాస్కర్ కుటుంబానికి వెళ్లి పలకరించవలసిన బాధ్యత నీపై ఉంది కనుక ఈ సంఘటనకు బాధ్యత నీది కనుక వెంటనే భాస్కర్ కుటుంబానికి 5 కోట్ల రూపాయలు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి ఆదుకోవాల్సిన బాధ్యత నీపై ఉందని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ప్రతి సినిమాలో ప్రభుత్వ ఉద్యోగులకు అవమాన పరిచినట్లు సంఘటనలు ఇకముందు ఏ సినిమా డైరెక్టర్ మరియు నిర్మాతగాని పెట్టకూడదు ప్రభుత్వ ఉద్యోగులకు అవమానపరిచినట్లు సంఘటనలు గనుక సినిమాలలో పెట్టి మీ స్వార్థం మీ లాభం కొరకు మీరు గనుక ఇక ముందు ఇలా చేసినట్లయితే ఆ సినిమా మీద మా సంఘం పక్షాన కోర్టులో కేసు వేయడం జరుగుతుందని ఆ సీమా యాక్టర్లకు నిర్మాతలకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హెచ్చరించారు మీ యొక్క పుష్ప సినిమాలో ఒక ఐపీఎస్ అధికారి బట్టలు ఊడగొట్టి బరివాతముగా తన ఇంటికి పంపించినట్టయితే అతని కుక్క కూడా అతనిని గుర్తు పట్టనట్టు చేసిన సంఘటన చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పుష్ప సినిమా డైరెక్టర్కు హెచ్చరించారు ఇటీవల టీవీ9 రిపోర్టర్ మీద దౌర్జన్యం చేసిన సినిమా యాక్టర్ మాజీ రాజ్యసభ సభ్యుడు మోహన్ బాబు లాంటి వ్యక్తి ప్రభుత్వ హాస్పటల్ కు వెళ్లి టీవీ9 రిపోర్టర్ వద్దకు వెళ్లి తప్పయింది నన్ను క్షమించండి అని చెప్పి వారి తల్లితండ్రుల వద్ద కూడా క్షమాపణ కోరిన వ్యక్తి సినిమా యాక్టర్ మోహన్ బాబు లాంటి వ్యక్తి నువ్వు నీ సినిమా పుష్పటు ద్వారా జరిగిన సంఘటన భారతదేశంలోనే చర్చించుకోవడం జరుగుతుంది ఇంత జరిగినప్పటికీ అల్లు అర్జున్ సినిమా యాక్టర్ కు కొంచమైనా మానవత్వం లేదా వెంటనే ఇప్పటికైనా భాస్కర్ రేవతి తేజ కుటుంబానికి వెళ్లి క్షమాపణ తో పాటు ఆ కుటుంబానికి పలకరించి నీ వంతు నువ్వు సంపాదించుకున్న కొన్ని కోట్ల రూపాయల నుండి ఒక ఐదు కోట్ల రూపాయలు భాస్కర్ కుటుంబానికి సహాయం చేయవలసిన బాధ్యత మీపై ఉందని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సినిమా యాక్టర్ అల్లు అర్జున్ కు విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు..!

● చిన్నపాక సుశీల - యాకయ్య చిన్నపాక రాజు జ్ఞాపకార్థంగా ఆటల పోటీలు ● రసవత్తరంగా బ్యాడ్మింటన్ పోటీలు ముగింపు ● క్రీడలలో గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేసిన మాజీ వైస్ ఎంపిపి సొసైటీ చైర్మన్ మాజీ సర్పంచులు ● క్రీడలను ఉత్తేజపరిచిన చిన్నపాక రాకేష్‌ను సన్మానం చేసిన గ్రామస్తులు






**సంగెం, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చిన్నపాక సుశీల-యాకయ్య,చిన్నపాక రాజు ముగ్గురి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు చిన్నపాక చంద్రకళ-రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ క్రీడలలో గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి వేల్పుల అఖిల్ యాదవ్ వర్కల ప్రదీప్,రెండవ బహుమతి కొల్కనూరి రాజు,భాషబోయిన మణికంత, బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ వైస్ ఏంపిపి మల్లయ్య,సొసైటీ చైర్మన్ కుమారస్వామీ,మాజీ సర్పంచులు గన్ను శారదా-సంపత్,మాదినేని రాంరెడ్డి,ఉపసర్పంచ్ సారంగపాణి,బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,వారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సంగెం మండల మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య మాట్లాడుతూ..యువ క్రీడాకారులు మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ క్రీడా పోటీలు విజయవంతం చేసిన చిన్నపాక రాకేష్ ను గ్రామస్తులు యువకులు మహిళలు సన్మానం చేసి అభినందించారు. కోడూరి రాజు,ఇటికాల బాబు,విరొల్ల క్రాంతికిరన్, ఇటికాల అనిల్,కొల్కనూరి రాకేశ్,పండుగ ప్రశాంత్,ఇటికాల కరుణానిధి,బబ్లూ,విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వరకు కాలువలలో నీళ్లు కనిపించాలి

● జనవరి 8వరకు కాలువల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి ● మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటర్‌ల ద్వారా ఎన్ని చెరువులు నింపగలుగుతామో అన్ని చెరువులు నింపండి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రబీ సీజన్ లోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, అందుకు అనుగుణంగా నీటి పారుదల శాఖ అధికారులు పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గానికి సంబంధించి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూసేకరణ ప్రక్రియ, సిల్ట్ తొలగింపు, యసంగికి పంట పొలాలకు నీరు అందించడం కోసం చేపట్టిన పనుల పురోగతిపై తహసీల్దార్లు, సీఈలు,డీఈలు, ఈఈలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నీటి పారుదల శాఖ రీ ఆర్గనైజేషన్ పూర్తి లోపబుయిష్టంగా ఉందని దీనిని మొతంగా రీ కన్స్ ట్రక్షన్ చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల పనితీరు పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ అధికారి పరిధిల ఎంత వరకు ఉందొ వారికే తెలిసే పరిస్థితి లేదని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద గల భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తికావాలని అధికారులను ఆదేశించారు. ఈ యాసంగిలో పంటలకు అన్ని రిజర్వాయర్ ల కింద ఉన్న చెరువుల్లో నీటిని నింపేందుకు తప్పనిసరిగా కృషి చేయాలని తెలిపారు. రెండో పంట వరకు రైతుల పొలాలకు నీరు అందించాలని, రిజర్వాయర్, చెరువుల్లో ఏర్పడిన గుర్రపు డెక్క, పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించాలని సూచించారు. అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, ధర్మసాగర్, నవాబుపేట, ఉప్పుగల్లు, తదితర కెనాల్ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. నాలుగు పంపుల ద్వారా రిజర్వాయర్ లలో నీటిని నింపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వృథాగా పోనివ్వొద్దని సూచించారు. జనవరి 8 కల్లా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు నీటిని అందించాలని వెల్లడించారు. అధికారులు సివిల్ వర్క్ లపైనే దృష్టి పెడుతున్నారని, మెయింటనెన్స్ మరియు నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంతకు ముందు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఫేస్ - 3 లోని ప్యాకేజీ 6, 7, 8 పునరుద్ధరణ పనుల వారీగా క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ తహసీల్దార్ లు, సీఈలు, డీఈలు, ఈఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా భోగ ఓం ప్రకాష్ నియామకం అభినందించిన ఎమ్మెల్యేడాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల,డిసెంబర్23(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా నూతనంగా నియామకమైన బోగ ఓం ప్రకాష్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఓం ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపిఅభినందించిన ఎమ్మెల్యేఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు,అడ్వకేట్ లు శ్రీపాల్ రెడ్డి,ఎర్ర నర్సయ్య,కంచి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర మహిళా దొంగల ముఠాను పట్టుకున్న జగిత్యాల పోలీసులు








**జగిత్యాల టౌన్, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాపట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గత వారం రోజుల క్రితం ఓ మహిళా నుంచి 37 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లిన అంతరాష్ట్ర మహిళాదొంగల ముఠాను జగిత్యాల పోలీసులు పట్టుకున్నారు. డీఎస్పీ రఘు చందర్ మీడియా సమావేశం ఏర్పాటువివరాలనువెల్లడించారు. మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన అయిదుగురి మహిళా దొంగలను ముఠాను గుర్తించగాఅందులోని హత్గాడే కాంత అనే మహిళను అరెస్ట్ చేయగా మరో నలుగురు మహిళలు పరారిలో ఉన్నారు. నిందితురాలి నుంచి 31 తులాల బంగారన్ని స్వాధీనం చేసుకునిరిమాండుకుతరలించారు.

## ఓ ప్రార్థన మందిరానికి కొరకై ప్రోసిడింగ్ కాపీలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన హిందూ సంఘాలు నాయకులు

**జగిత్యాల,డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా రాయపట్నం గ్రామంలో అవునూరి యేసయ్య లక్షట్ పేట్ గ్రామస్తుడు డైన అన్యమత ప్రచారం చేస్తూ బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. గ్రామంలో లేనటువంటి ప్రార్థన మందిరానికికొరకైప్రజాప్రతినిధులను తప్పు ద్రోవ పట్టిస్తూ ప్రార్థన మందిరం నిర్మాణం కై ప్రొసైడింగ్ కాపీలను మంజూరు చేపించుకుంటు ప్రజలను ప్రజా ప్రతినిధులను మోసం చేస్తున్న డాని అవునూరి యేసయ్య పై చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని కోరుతూ జగిత్యాల అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డికి ఫిర్యాదు చేసిన హిందూ సంఘాల నాయకులుఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, జిట్ట వేణి అరుణ్ కుమార్, శ్రీకాంత్ ,గొల్ల శ్రీకాంత్ ,ముక్కెర అంజి,ముక్కెర నరేష్,పిట్టల భీమ్,గోపతి ఏంజిత్, రమేష్గొగానిపల్లివెంకటేష్అక్కల వేణు,గోపాటి చంద్రయ్య,కంద్రపు లక్ష్మణ్ సుధాకర్ పాల్గొన్నారు.

## మైనర్ బాలుడు పై అత్యాచారం చేసిన సంఘటనలో నిందితుడికి ౨౦ సంవత్సరాలు జైలు శిక్ష, ౨౦౦౦ రూపాయల జరిమానా

**జగిత్యాల, డిసెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినమైనర్ బాలుడిపైఅత్యాచారం కేసులో నిందితుడు అయన గోగుల సాయికుమార్‌కు జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 2000/- జరిమానా కూడా విధించింది. నిందితుడు గోగులసాయికుమార్, సిరిపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడిని మామిడికాయలు తెచ్చుకుందామని చెప్పి గ్రామ శివారులోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై అప్పటి మల్లాపూర్ ఎస్సై డి. ప్రథ్వీధర్ కేసు నమోదు చేశారు. అప్పటి మెట్పల్లి సీ.ఐ ఎం. రవికుమార్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణలో సాక్షులను, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి నీలిమ ఈ కేసు విచారణ చేపట్టి, నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించారు. ఈ కేసును సమర్థంగా నిర్వహించిన అప్పటి ఎస్సై పృధ్వీధర్, మెట్పల్లి సీఐ ఎం. రవికుమార్‌ను,కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి విచారణను నడిపించిన కోర్టు కానిస్టేబుల్ రంజిత్ జిల్లా అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.